# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
## ఆర్థిక శాఖ

తేదిః 07-12-2018

## పత్రికా అధికార వార్త

**ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వ ఆర్థిక శాఖ, 2009 **జనవరి** 7వ తేది, నోటిఫికేషన్ నెం.145(ఎల్)/డబ్లు అండ్ యమ్/2008 ప్రకారం జారీ అయిన **5.80 శాతం ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర అభివృద్ధి రుణం. 2019లో మిగిలిన **జనవరి 7, 2019** తేదీన **6 జనవరి** వరకు అయిన వడ్డీతో తిరిగి చెల్లించడమవుతుందని సమాచారార్థం ప్రకటించడమయింది. ఒక వేళ, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, పైన పేర్కొన్న సదరు తేదీని నేగోషియల్ ఇన్‌స్ట్రుమెంటు చట్టం 1881, క్రింద సెలవు దినంగా ప్రకటించిన పక్షంలో, రుణాన్ని ఆరోజుకు ముందు పనిరోజున, రాష్ట్రంలోని చెల్లింపు కార్యాలయాలు చెల్లిస్తాయి. 7-1-2019 తేదీ నుండి, ఆపైన రుణంపై ఎటువంటి వడ్డీ వుండదు.

2. 2007, ప్రభుత్వ అన్యాక్రాంత యోగ్యతా పత్రచట్టం రక్షణ నిబంధనలలోని 24(2), 24(3) ఉప నిబంధన ప్రకారం, సబ్సిడరీ జనరల్ లెడ్జర్ లేదా కాన్‌స్టిట్యూట్ సబ్సిడరీ జనరల్ లెడ్జర్ అకౌంట్ లేదా స్టాక్ సర్టిఫికేట్ రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీని కలిగివున్న రిజిస్టర్డు హోల్డరుకు పరిపక్వ మొత్తాల చెల్లింపును అతని బ్యాంకు సంబంధ వివరాలను చేర్చుతూ పే ఆర్డరు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను అందుకోనే సదుపాయం కలిగివున్న ఏదేని బ్యాంక్‌లో అకౌంటు హోల్డరు ఖాతాకు జమ చేయడం ద్వారా గాని చేయాలి. సెక్యూరిటీలకు సంబంధించి చెల్లింపు చేసే కార్యం కోసం అట్టి ప్రభుత్వ సెక్యూరిటీల ఒరిజనల్ సబ్‌స్క్రైబరు లేదా తరువాతి హోల్డరు ఆయా సందర్భాన్ని బట్టి వడ్డీ చెల్లింపు కోసం వారిబ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధించిన వారు వ్రాయించుకున్న/నమోదు చేసుకున్న బ్యాంకు లేదా ట్రెజరీ/ సబ్ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులకు ఆయా సందర్భాన్ని బట్టి సమర్పించాలి.

3. బ్యాంకు ఖాతా సంబంధ వివరాలు లేనప్పుడు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను తీసుకోవడం తప్పనిసరికానపుడు **5.80 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణము 2019** హోల్డర్లకు గడువు తేదీన తిరిగి చెల్లింపును చేయడానికిగాను, వారి సెక్యూరిటీలను పబ్లిక్ ఋణ కార్యాలయంలో 20 రోజుల ముందుగా అందజేయాలి. సెక్యూరిటీల వెనుక వైపున ఈ క్రింది విధంగా వ్రాసి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీలను సమర్పించాలి.

''ధ్రువపత్రాలపై రావలసిన అసలు మొత్తం అందింది.''

4. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దానికి చెందిన ఏవైనా అనుబంధ బ్యాంకులు ట్రెజరీ పనిని నిర్వహించే చోట్ల, సెక్యూరిటీలు స్టాకు సర్టిఫికేట్ల రూపంలో వున్నట్లయితే, వాటిని సంబంధిత బ్యాంకు బ్రాంచిలో సమర్పించాలి. ట్రెజరీలో లేదా సబ్-ట్రెజరీలో కాదని ముఖ్యంగా గమనించాలి.

5. చెల్లింపు కోసం సెక్యూరిటీలను వ్రాయించుకున్న చోట కాకుండా ఇతర చోట్ల చెల్లింపు తీసుకోవాలని కోరుకొనే వారు వాటి వెనుక వైపు వ్రాసి, రిజిష్టరు చేసిన, భీమా చేసిన పోస్టు ద్వారా సంబంధిత ప్రజారుణం కార్యాలయానికి వాటిని పంపించాలి. ప్రజారుణ కార్యాలయం ఏదైనా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులలో చెల్లించదగే డ్రాఫ్టును జారీ చేయడం ద్వారా చెల్లింపులు చేస్తుంది.

ముద్దాడ రవిచంద్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (FAC)